353)సామంతం/దేవగాంధారి

ప॥ ఏదిగతి నేనొక్కడనే యెందరి కోపుదును। నీదయతో మన్నించగదవే నీరజనాభ॥

చ॥ మోహాంధకారము యెక్కడచూచిన ముంచుకవున్నది। దేహాభిమానము అందుకు దోడు దీకొనివచ్చీని।
సాహసభూతము ఘనహింసలకే చాపించీ జేయి। దాహపుటాసలు వెనకముందరల తరవులువెట్టీని॥

చ॥ కోపాగ్నికణములు సారెకు జుట్టుక గుబ్బతిలదొడగె।పైపై వయోవికారంబులు చలపట్టుక తిరిగీని।
చాపలగర్వము యెవ్వరినైనా సధింపించీని। తీపులధనములు మీదిమీదనే తీదీపులు రేచీని॥

చ॥ భావజవిలాస మప్పటప్పటికి బలుములు చూపీని।వేవేలుసంపద లెందుచూచినా వేడుకసేసీని।
శ్రీవేంకటేశ యలమేల్మంగను చేకొనుదేవుడా। యీవేళను నన్నేలితివి నాకు నిన్నియు తగ వసమయ్యీని॥